అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు



జమ్మికుంట: బతుకమ్మ ఆడుతున్న ఆడపడుచులు

చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో ఆదివారం బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. మధ్యాహ్నం నుంచి మహిళలు ఇళ్లలో బతుకమ్మలను రంగురంగుల పూలతో పేర్చడంలో నిమగ్నమయ్యారు. అనంతరం తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మను గ్రామాల్లో ప్రధాన కూడళ్ల వద్ద ఆడిపాడారు. తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకొని చివరిరోజు వెళ్లిరా.. గౌరమ్మ వెళ్లిరా అంటూ.. చెరువులు, కుంటలు, వాగుల్లో నిమజ్జనం చేశారు. ఈసందర్భంగా ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. వేడుకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఏర్పాట్లు చేశారు. వివిధ గ్రామాల్లో ప్రత్యేక ఆకారాల్లో ఏర్పాటు చేసిన బతుకమ్మలు ఆకట్టుకున్నాయి. అక్కడక్కడ వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయానికి అద్దం పట్టే పండుగ బతుకమ్మ అని, పండుగలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ప్రధాన కూడళ్లు, చెరువులు, కుంట కట్టలపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫ్లడ్ లైట్ల వెలుగుల్లో డీజే సౌండ్స్ మధ్య ఆడిపాడారు. బతుకమ్మ వేడుకల్లో చిన్నా, పెద్ద తేడా లేకుండా అందరూ పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



జమ్మికుంట: అమ్మవారి రూపంలో బతుకమ్మలు



శంకరపట్నం: తాడికల్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



మానకొండూర్: బతుకమ్మ వేడుకల్లో సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు



చిగురుమామిడిలో బతుకమ్మ వేడుకల్లో ఎంపీపీ కొత్త వినీతారెడ్డి



హుజూరాబాద్: బతుకమ్మ వేడుకల్లో ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి దంపతులు



శంకరపట్నం: కేశవపట్నంలో...



హుజూరాబాద్‌రూరల్: రంగాపూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



సైదాపూర్:వెంకటేశ్వర్లపల్లిలో..



చొప్పదండి పట్టణంలో...



గన్నేరువరంలో ...



రామడుగు: వెదిర గ్రామం గణేశ్‌నగర్‌లో..



జమ్మికుంట: బతుకమ్మ వేడుకల్లో వొడితెల ప్రణవ్‌బాబు





బతుకమ్మ వేడుకల్లో హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



మానకొండూర్‌లో నిమజ్జనానికి బతుకమ్మ తరలింపు



బతుకమ్మను నిమజ్జనానికి తరలిస్తున్న చొప్పదండి మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ





బతుకమ్మ సంబరాల్లో మహిళలు

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

గంగాధర: మండలంలోని కురిక్యాల గ్రామానికి చెందిన పలువురు యువకులు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు ఆధ్వర్యంలో ఆదివారం పార్టీలో చేరారు. బూర్గుపల్లిలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై యువత పార్టీలో చేరుతున్నారని అన్నారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

జమ్మికుంట: పట్టణంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బీఎస్‌ఎస్‌ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ అనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో 75 మంది సెంట్రల్ ఆర్మ్‌డ్ పార్లమెంటరీ ఫోర్స్ ఆదివారం జమ్మికుంటకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పట్టణ సీఐ బార్పటి రమేశ్ వారికి పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎన్నికల దృష్ట్యా నియోజకవర్గంలో బందోబస్తు కోసం బీఎస్‌ఎఫ్‌ఫోర్స్ వచ్చినట్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ శ్రీధర్, కమాండెంట్ ఫోర్స్ పాల్గొన్నారు.

విరాళం అందజేత



మొక్కులు చెల్లిస్తున్న జెడ్పీటీసీ శ్రీరామ్‌శ్యామ్

జమ్మికుంట: మండలంలోని మడిపల్లి గ్రామంలో దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ఆదేశాల మేరకు జమ్మికుంట జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్‌శ్యామ్ ఆదివారం దుర్గామాత ఉత్సవ కమిటీ నిర్వాహకులకు రూ. ఐదువేల విరాళం అందజేశారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పర్శరాములు, ఉప సర్పంచ్ సత్యనారాయణ, జమ్మికుంట హమాలీ వర్కర్స్ లేబర్ యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్, బీఆర్‌ఎస్ యువనాయకులు మహమ్మద్ రహమాన్, ప్రవీణ్, కస్తూరి రాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దుర్గామాతకు ప్రత్యేక పూజలు



దుర్గామాతను దర్శించుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి

జమ్మికుంట: శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పట్టణంలో ఏర్పాటు చేసిన మండపాల్లోని దుర్గామాతను ఆదివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి దర్శించుకున్నారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ... దుర్గామాత ఆశీస్సులతో రాష్ట్రంలోని ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుడిలా పనిచేయాలి

మానకొండూర్: కార్యకర్తలు సైనికుడిలా పనిచేయాలని బీజేపీ నాయకుడు, మానకొండూర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరెపల్లి మోహన్ అన్నారు. మండలంలోని వన్నారం, గట్టుదుద్దెనపల్లి గ్రామాల్లో ఆదివారం పర్యటించారు. శంషాబాద్‌కు చెందిన వార్డు మెంబర్ కొయ్యెడ నీలమ్మ ఆరెపల్లి సమక్షంలో బీజేపీలో చేరారు. పార్టీ గెలుపు కోసం కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కేంద్రం నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేశారని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నాయకులపై ఉందన్నారు. ఆరెపల్లి మోహన్‌కు ఎమ్మెల్యే టికెట్ కేటాయించడంతో మండల కేంద్రంలో బీజేపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. రాజకీయ అనుభవం, ప్రజల ఆదరాభిమానాలు ఉన్న వ్యక్తి అని మానకొండూర్‌లో గెలుపు ఖాయమన్నారు. మండలంలోని గట్టుదుద్దెనపల్లి శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ఆరెపల్లి ప్రత్యేక పూజలు చేశారు. పూజారులు తీర్థ ప్రసాదాలు, ఆశ్వీరచనాలు అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కీడాకారులకు బహుమతులు

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని చెల్పూర్ గ్రామం జిల్లా పరిషత్ హైస్కూల్ క్రీడా మైదానంలో ఆదివారం ఆకునూరి వంశీకృష్ణ స్మారక క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన. టోర్నమెంట్‌లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల ప్రదానం చేశారు. ఈసందర్భంగా ఎంపీపీ రాణిసురేందర్ రెడ్డి క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.

నేడు శమీపూజ

చొప్పదండి: పట్టణంలోని శివకేశవాలయంలో సోమవారం సాయంత్రం నాలుగున్నర గంటలకు శమీపూజ కార్యక్రమం నిర్వహిస్తామని నిర్వాహకులు వివేకానంద యూత్ క్లబ్ అధ్యక్షుడు దండె శ్రీనివాస్ తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

సన్మానం



సన్మానిస్తున్న అజయ్

మానకొండూర్‌రూరల్: మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన నగునూరి మణితేజ్ ఇటీవల ఆర్మీ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఈసందర్భంగా ఆదివారం గ్రామంలోని యువత మనితేజ్‌ని సన్మానించారు. యూత్ నాయకుడు జంగం అజయ్ మాట్లాడుతూ.. గ్రామం నుంచి దేశానికి సేవచేసే భాగ్యం మన గ్రామానికి దక్కడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

ముదిరాజ్ మహాసభ అధ్యక్షుల నియామకం



నియామకమైన వివిధ మండలాల అధ్యక్షులు

మానకొండూర్: మానకొండూర్ నియోజకవర్గంలోని ఐదు మండలాల తెలంగాణ ముదిరాజ్ మహాసభ మత్స్యకారుల అధ్యక్షుల నియామకం ఆదివారం రాష్ట్ర అధ్యక్షుడు మంద నగేశ్, మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షుడు గొల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మానకొండూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా నూనె అశోక్, ఉపాధ్యక్షుడిగా కుంభం చిరంజీవి, మానకొండూర్ అధ్యక్షుడిగా బండి శ్రీనివాస్, శంకరపట్నం అధ్యక్షుడిగా కోలవెరి భిక్షపతి, గన్నేరువరం మండల అధ్యక్షుడిగా పోచయ్య, ఇల్లంతకుంట అధ్యక్షుడిగా నాగరాజు ఎన్నికయ్యారు.

నిపుణులతో దర్యాప్తు చేయాలి

మానకొండూర్‌రూరల్: రూ.లక్ష కోట్లు అప్పు తెచ్చి సీఎం కేసీఆర్ సొంత డిజైన్‌తో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులోని బాహుబలి మోటార్లు, సేఫ్టీవాల్, పంపుహౌజ్ రెండేళ్లలోనే భారీ వర్షాలకు కొట్టుకుపోయాయని వైస్సార్‌టీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా.నగేశ్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం మేడిగడ్డ లక్ష్మిబ్యారేజ్ పిల్లర్లు 15 నుంచి 20 వరకు కుంగాయని, పోలీసులు కాపలాకాస్తు వాహనాలను పంపించే దౌర్భాగ్యాన్ని ప్రజలు చూస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం తక్షణమే అవినీతి పనుల మీద చర్యలు చేపట్టాలని, తక్షణమే అవినీతి నిర్మాణ పనులపై కమిటీ వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తుల అందజేత



జమ్మికుంట: మండలంలోని మడిపల్లి గ్రామంలో ఎస్‌ఆర్ శంకరన్(ఐఏఎస్) జయంతి పురస్కరించుకొని టీజీపీఏ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు ఆదివారం దుస్తులు అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... పారిశుధ్య కార్మికుల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ మూగల పర్శరాములు, ఎంపీటీసీ నేరెళ్ల వసుంధర, నాయకులు బండి నాగరాజు, రహమాన్, గంగారపు మహేశ్, తదితరులు పాల్గొన్నారు.